

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 295 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 5-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





## డిసెంబరులో..

### - గ్లోబల్ సమిట్‌లో ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - డిసెంబరు 9, 10 తేదీల్లో సమిట్ నిర్వహణ - 30 వేల ఎకరాల్లో అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీ - ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి తుది మాస్టర్ ప్లాన్ దాదాపు పూర్తయింది. డిసెంబరులో నిర్వహించనున్న 'గ్లోబల్ సమిట్'లో ఈ మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేయనున్నారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. మాస్టర్ ప్లాన్ రూపొందించే పనిని సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్కు సంస్థకు అప్పగించారు. 1950ల్లో సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ను, 1971లో సింగపూర్ కాన్సెప్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దాన్ని ఐదేళ్లకోసారి సమీక్షిస్తారు. అందులో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు ఇప్పుడు భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగస్వాములు అయ్యారు. ఫార్చ్యూన్-500 కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే తెలంగాణనే మొదటి చాయిస్ అయ్యేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి అపార అవకాశాలు ఉండేలా వివిధ జోన్ల కింద ప్రత్యేక నిర్మాణాలు చేపడతారు. దేశంలో పారిశ్రామికంగా ఇదివరకు నిర్మించిన సిటీలు, హబ్‌లు అన్నీ 500 ఎకరాల్లోనే ఉన్నాయని, ఫ్యూచర్ సిటీ ఏకంగా 30 వేల ఎకరాల్లో రూపొందుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఒక సదస్సులో గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీని ఏఐ సిటీ, హెల్త్ సిటీ, నివాస ప్రాంతాలు, ఎడ్యుకేషన్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, కూలింగ్ సిస్టమ్స్‌తో కూడిన గ్రీన్ ఫార్మా హబ్, డేటా సెంటర్లు, జీసీసీల ఏర్పాటుకు అనుగుణంగా తీర్చిదిద్దుతారు.సినిమా పరిశ్రమకు, పరిశోధనలకు కూడా అవకాశం కల్పిస్తారు. విమానాశ్రయం నుంచి మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌తో

4లో




## విధ్వంసం నుంచి వికాసం దిశగా.. రెండేళ్లలో నవ్యాంధ్ర పరుగు..

### - అభివృద్ధి, సంపద సృష్టి, సమతుల్యత, సంక్షేమం.. నాలుగు సూత్రాలతో పాలన - కొత్త పెట్టుబడులతో ప్రతి కుటుంబానికీ రూ.50,000 మేరకు అదనపు ఆదాయం - ప్రతి ఒక్కరికీ రూ.51,816 ఆదాయం నష్టం

**అమరావతి, ఆగస్టు 4 (వన్‌నేషన్):** "రాష్ట్ర విభజన తర్వాత ఎక్కువ జనాభాతో తక్కువ వనరులతో రాజధాని లేకుండా ఏపీ ఏర్పడింది. అంతేకాదు, వారసత్వ అప్పులతో వచ్చిన కష్టాల్లో ఉన్న రాష్ట్రం తొలి ఐదేళ్లలో బలంగా నిలదొక్కుకుంది. ఆ తర్వాత వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఘోరంగా పతనమైంది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలో 'బ్రాండ్'ను తిరిగి సొంతం చేసుకుని పరుగులు పెడుతోంది." అని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. వైసీపీ ఐదేళ్లలో చేసిన విధ్వంసాన్ని దాటుకుని ఎలా ముందుకెళ్తున్నామనే అంశాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు.

### శ్వేతపత్రంలోని ముఖ్యాంశాలు

2014లో రాష్ట్ర విభజన బాధాకరం. ఆర్థిక వ్యవస్థ నిర్మాణం వ్యవసాయ ఆధారంగా మారింది. ఉమ్మడి రాష్ట్ర జనాభాలో 58 శాతం వాటా ఏపీకి వచ్చింది. వనరులు మాత్రం 46 శాతం మాత్రమే దక్కాయి. రాజధానిని కోల్పోవడం వల్ల ఆదాయం దెబ్బతింది. 2019లో ప్రభుత్వం మారడంతో విధ్వంసం ప్రారంభమైంది. వ్యవస్థల పతనం, దుష్పరిపాలన జరిగాయి. చట్టం, శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. 'బ్రాండ్ ఏపీ' ప్రతిష్ఠ మసకబారింది. 2024 ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 'బ్రాండ్ ఏపీ' పునరుద్ధరణ, సంక్షేమ హామీల అమలు, సమానంగా ప్రాంతీయ అభివృద్ధి, రాజధాని ప్రాజెక్టులకు ఊతమిస్తున్నాం.

### జగన్ పాలనతో ప్రతి ఒక్కరికీ నష్టం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ. 95,231 కోట్లు. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ. 1,24,110కి పెరగ్గా, ఏపీలో రూ. 93,903కి తగ్గింది. లోటు రూ. 30,201 కోట్లు. 2014-19లో ఏపీ వృద్ధిరేటు 13.5 శాతం కాగా, తెలంగాణ వృద్ధిరేటు 13.7 శాతం. 2019-24 రాష్ట్ర వృద్ధిరేటు 10.3 శాతానికి పడిపోయింది. 2024-26లో

4లో




### - కేంద్రానికి సుప్రీంకోర్టు సంచలన ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4 (వన్‌నేషన్):** దేశంలో ఏటా లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాహనాలకు బీమా చేయించడంలో ప్రజల నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బీమా లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపకుండా నిషేధం విధించే విధానాన్ని ప్రయోగాత్మకంగా(పైలట్ ప్రాజెక్ట్) అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. తెలంగాణలో 1996లో జరిగిన ఓ రోడ్డు ప్రమాద కేసుకు సంబంధించిన పరిహారంపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. రోడ్లపై తిరుగుతున్న వాహనాల్లో 56% వాటికి బీమా లేకపోవడం దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించింది. దేశంలోని 30.48 కోట్ల రిజిస్టర్డ్ వాహనాలు ఉంటే 16.54 కోట్ల వాహనాలకు ఎలాంటి బీమా లేదని గుర్తు చేసింది. దేశవ్యాప్తంగా ఏటా 4.8 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రస్తావించింది. కనీస బీమా లేకపోవడం వల్ల ప్రమాద బాధితులకు, వారి కుటుంబాలకు నష్టపరిహారం అందడంలో దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతోందని కోర్టు గుర్తు చేసింది. బీమా లేకుండా వాహనం నడుపుతూ తొలిసారి దొరికితే.. వార్షిక బీమా ప్రీమియంకు మూడు రెట్లు లేదా రూ. 5,000(రెండింటిలో ఏది ఎక్కువైతే అది) జరిమానాగా వసూలు చేయాలి. రెండోసారి పట్టుబడితే ప్రీమియంకు ఐదు రెట్లు లేదా రూ. 10,000 ఫైన్ వేయాలని ప్రతిపాదించింది. ఈ కేసులో మృతుడి కుటుంబానికి 7.5% వడ్డీతో సహా రూ. 10,00,500 పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు చేసిన సూచనలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటే మోటారు వాహన రంగంలో భారీ మార్పులు రానున్నాయి.

## ప్రభుత్వ ఆఫీస్‌లకు 'టీ-ఫైబర్'తోనే ఇంటర్‌నెట్

### - ఫ్యూచర్ సిటీకి కూడా ఇదే అందించాలి - ఇంటింటికీ ఇంటర్‌నెట్.. 2 నెలల్లో కార్యాచరణ - లోకల్ కేబుల్ ఆపరేటర్ల భాగస్వామ్యంతో కనెక్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబరు 1నుంచి కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్‌నెట్ సేవలు అందించాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. అప్పటినుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్‌నెట్ సేవల కోసం ప్రైవేటు ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దని స్పష్టంచేశారు. మంగళవారం సచివాలయంలో 'టీ-ఫైబర్'పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, టీ-ఫైబర్ ఎండీ వేణుప్రసాద్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడిచిన ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 4,487 ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్‌నెట్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేశామని, ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు రూ. 13కోట్లు ఆదా అయిందన్నారు. మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఈ సేవలను విస్తరించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (టీ-స్వాన్)ను నెల రోజుల్లో పూర్తిస్థాయిలో టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్‌సిటీకి పూర్తిస్థాయిలో ఇంటర్‌నెట్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేయాలని 'టీ-ఫైబర్'కు సూచించారు. టీ-ఫైబర్ నెట్ వినియోగం ద్వారా ఏటా ప్రభుత్వానికి సుమారు రూ. 300-400 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని, అంతేకాకుం డా పూర్తిస్థాయిలో డేటాకు సెక్యూరిటీ ఉంటుందని తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# గుడ్‌లైఫ్ స్కూల్‌లో చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్): విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గుడ్‌లైఫ్ స్కూల్‌లో చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య






సలహాలు, మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి చైతన్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుంటి శాంసన్, ఆర్టీసీ కాలనీ, అధ్యక్షుడు అలకొండ శరన్ బసప్ప ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వీరశివ లింగాయత్ ప్రెసిడెంట్ ఆలకొండ శరన్ బసప్ప , మాజీ కార్పొరేటర్ భీరప్ప, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, ఆర్టీసీ కాలనీ గౌరవ అధ్యక్షుడు కిషన్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం చైతన్య ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు మరియు చైతన్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వేదిక మాది, బిజినెస్ మీది అంటున్న HSCU ఛైర్మన్ పౌడర్ బిషప్ డాక్టర్ ఆనంద్

### - వివాహ వేదిక మాది, వివాహం మీది అంటున్న డాక్టర్ ఎస్ అబ్రహం

హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్): సికింద్రాబాద్ అమృతవాణి బిల్డింగ్ హాల్ నెంబర్4 లో త్రీ లాజికల్ యూనివర్సిటీ అండ్ ఐ సి ఎం స్పేస్ జాబ్స్ బిజినెస్ మీట్ వన్ అండ్ ఆల్ హెచ్ ఎస్ సి యు ఛైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ ఎస్ అబ్రహం ఆధ్వర్యంలో వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధుల బిజినెస్



మీటింగ్ నిర్వహించడం జరిగింది. HSCU ఛైర్మన్ ఫౌండర్ బిషప్ డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఈ బిజినెస్ మీటింగ్ మొదటిసారి నిర్వహించామని మంచి స్పందన వచ్చిందని పదుల సంఖ్యలో కంపెనీ ప్రతినిధులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ ఎస్ అబ్రహం మాట్లాడుతూ ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బిజినెస్ లో ముందు ముందు గొప్పగా ఎదగాలని కోరారు వచ్చిన ప్రతినిధులందరికీ అభినందనలు తెలియజేశారు బిషప్ భాస్కర్ రెడ్డి మీడియా పార్ట్నర్ ఇసియా కోఆర్డినేటర్స్ అరుణిమ, హారిక సరే శ్రీ డాక్టర్ కొండలరావు రియల్ ఎస్టేట్ నలిని తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీనియర్ సిటిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (వన్‌నేషన్): కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధుల , వసంత్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ గురుప్రసాద్ ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకు లు వడ్డేపల్లి రాజేశ్వరరావు మంగళవారం సీనియర్ సిటిజన్స్ పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులో



ఉన్న సౌకర్యాలను పరిశీలించి, వృద్ధులకు ప్రశాంతమైన వాతావరణంలో విహరించేలా అన్ని మౌలిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు పార్కులో నెలకొన్న వివిధ సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. పార్కు అభివృద్ధి, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, పచ్చదనం, తాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాల మెరుగుదల వారి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి అవసరమైన అభివృద్ధి పనులను పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్ళి, ఎంపీ నిధుల ద్వారా సాధ్యమైనంత త్వరగా పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాజేశ్వరరావు తెలిపారు.అలాగే సీనియర్ సిటిజన్స్ ప్రతిరోజూ యోగా, ఆరోగ్య సాధనతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వారి విజ్ఞప్తి మేరకు యోగా కార్పెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రాజేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు దేశబత్తుల సుధ, ప్రీతం రెడ్డి,ఎం. కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, శివశంకర్ రెడ్డి, ప్రొఫెసర్ అప్పారావు, రామకృష్ణ, భానుమతి, గాయత్రి, రమణారావు, జనార్ధన్, కొండరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్‌లో అధ్వానంగా మారిన రోడ్లు

### - అధికారులను నిలదీసిన బండి రమేష్ - ఈ-బ్లాక్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి - సంబంధిత అధికారులకు ఆదేశం

కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (వన్‌నేషన్): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్ మంగళవారం అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్ నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పాదయాత్ర చేసినప్పుడు గుర్తించిన సమస్యలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ-బ్లాక్ రోడ్డు నిర్మాణంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.

వెంటనే కూకట్‌పల్లి జోన్ జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన బండి రమేష్, రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని కోరారు. రోడ్డు పనులకు ఇప్పటికే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో ఈ-బ్లాక్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.



మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు పనులు నిలిపివేయడం సరికాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బండి రమేష్ పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో అల్లాపూర్ వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్ష్మి, రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సతీష్‌తో పాటు స్థానిక కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలి

### కమిషనర్ కు ప్రజల విజ్ఞప్తి

కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (వన్‌నేషన్): సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన బాలానగర్ డివిజన్ లోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ లో మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పుష్పగుచంతో కమిషనర్ కు అందజేసి స్వాగతం పలికారు. సమస్యలపై కమిషనర్ సమీక్షా సమావేశం విర్వహిస్తున్నారు అని తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. మొదట కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కరుగా చెప్పాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా భారీ వర్షాలు పడిన ప్రతీసారీ కల్యాణినగర్ ముంపునకు గురై కాలనీ మొత్తం నీటిలో మునిగిపోతుందని, దీన్ని నివారించేందుకు శాశ్వత పరిష్కారం వెతకాలని కోరారు. చెరబండరాజునగర్ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అభివృధి కోసం కృషి చేయాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, స్థానిక ప్రజలు స్థానిక సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ మల్లిగారి లక్మయ్య, A బ్లాక్ SC సెల్ ప్రెసిడెంట్ బందీగా బాల నరసింహ,



మేడ్చల్ ఫిషర్ మెన్ కమిటీ వైస్ ఛైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్,కళ్యాణినగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, బాలానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డా.కిరణ్, బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కవిత కాతురాయ, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. నాలుగు నెలల తరువాత మళ్ళీ వస్తా ఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానిక ప్రజలు చెప్పిన ప్రతీ సమస్యను రాసుకుంటున్నామని, సాధ్యమైనంతవరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన పరిధిలో ఉన్న ప్రతీ డివిజన్ ను రోజుకు ఒకసారి తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను కేవలం రాసుకోవడమే కాకుండా సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందని తెలియజేసేందుకు నాలుగు, ఐదు నెలలకు ఒకసారి మళ్ళీ వచ్చి తప్పకుండా చెబుతానని స్పష్టం చేశారు.

# మహిళ మెడలోని పుస్తెల గొలుసు లాక్కెళ్లిన దుండగులు

ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 04 వన్ నేషన్: ఆర్. కె నగర్ లోని చర్చి లో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వెళుతున్న ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెల గొలుసును ముగ్గురు దుండగులు లాక్కెళ్లిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఆర్ కాలనీకి చెందిన సాగ్గం ధనమ్మ(56) సాయంత్రం చర్చి నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలోని వీధిలో పల్సర్ బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న



సుమారు రెండున్నర తులాల బంగారు పుస్తెల గొలుసును లాక్కొని తట్టి అన్నారం వైపు పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగగా, ఘటన జరిగిన ప్రాంతంతో పాటు వారు పారిపోయిన మార్గంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.

# సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్‌లో స్వర్ణం...

### జాతీయ స్థాయికి ఆదికా కృషికా రెడ్డి ఎంపిక



**హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్):** జూలై 31 నుంచి ఆగస్టు 3 వరకు నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మౌంట్ లిటెరా జీ స్కూల్ తరపున పోటీపడిన ఆదికా కృషికా రెడ్డి అండర్-14 బాలికల జట్టు విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని, సెప్టెంబర్ 29 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జరగనున్న సీబీఎస్ఈ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 150కు పైగా పాఠశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మౌంట్ లిటెరా జీ స్కూల్ జట్టు క్వార్టర్ ఫైనల్లో గాడియం స్కూల్‌ను, సెమీఫైనల్లో డీపీఎస్ స్కూల్‌ను, ఫైనల్లో సూర్య ది గ్లోబల్ స్కూల్ జట్టును వరుసగా ఓడించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. గత మూడు సంవత్సరాలుగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆదికా కృషికా రెడ్డి ప్రతిరోజూ దాదాపు ఎనిమిది గంటల పాటు కఠోర సాధన చేస్తూ ఈ విజయాన్ని అందుకుంది. ఆమె అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి. పోటీల మొత్తం వ్యవధిలో కోచ్ ప్రకాశ్ క్రీడాకారిణితో పాటు ఉండి ప్రతి మ్యాచ్‌లో సాంకేతిక




సూచనలు, వ్యూహాత్మక మార్గదర్శకత్వం, మానసిక ధైర్యాన్ని అందిస్తూ విజయానికి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ మరియు హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ "ఆదికా కృషికా రెడ్డి ఈ విజయాన్ని ఒక్కరోజులో సాధించలేదు. గత మూడు సంవత్సరాలుగా నిరంతర కృషి, క్రమశిక్షణ, రోజుకు దాదాపు ఎనిమిది గంటల సాధనతో ఈ స్థాయికి చేరుకుంది. తమ కుమార్తె భవిష్యత్తును మా చేతుల్లో పెట్టి, మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీపై సంపూర్ణ విశ్వాసం ఉంచి రాష్ట్రం, దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా పంపిస్తూ ప్రోత్సహిస్తున్న ఆదికా కృషికా రెడ్డి తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు. మ్యాచ్ పాయింట్ అనేది కేవలం ఒక బ్యాడ్మింటన్ అకాడమీ మాత్రమే కాదు...మ్యాచ్ పాయింట్  ఏ బ్రాండ్ ఫర్ సక్సెస్' అనే విషయాన్ని ఈ విజయం మరోసారి నిరూపించింది అని అన్నారు. ఈ సందర్భంగా ఆదికా కృషికా రెడ్డికి, ఆమె తల్లిదండ్రులకు, మౌంట్ లిటెరా జీ స్కూల్ యాజమాన్యానికి, కోచ్ ప్రకాష్‌కు మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ యాజమాన్యం అభినందనలు తెలియజేస్తూ, రానున్న సీబీఎస్ఈ జాతీయ స్థాయి పోటీల్లో కూడా స్వర్ణ విజయాన్ని సాధించి రాష్ట్రానికి, అకాడమీకి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది.

# ప్రజల ఆరోగ్యం పట్ల అధికారుల పూర్తి నిర్లక్ష్యం

### - మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 04 వన్ నేషన్ :** హయత్‌నగర్‌లోని కుమ్మరి కుంట చెత్తాచెదారంతో నిండి, దుర్వాసన వెదజల్లుతూ, దోమలు అధికంగా పెరిగి పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో, స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కుమ్మరి కుంటను ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు. కుమ్మరి కుంటలో పేరుకుపోయిన చెత్త, మురుగునీరు కారణంగా దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొన్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడట మేనని మండిపడ్డారు. తక్షణమే కుమ్మరి కుంటలో పేరుకు పోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించి, ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ నిర్వహించాలని, కుంట పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యవసర చర్యలు తీసుకోవాలని వారు తెలపడం జరిగింది.

# మత్తు వ్యసన నిర్మూలనకు అందరూ కృషి చేయాలి: మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (వన్ నేషన్):** మదినగూడ డివిజన్ హుడా కాలనీ పరిధిలో 'నషా ముక్త్ భారత్ అభియాన్', మిషన్ స్పందన్ ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వహించిన 10 కోట్ల మంది మత్తు వ్యసన రహిత ప్రతిజ్ఞ మహా ప్రచారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొని మత్తు వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. సమాజంలో మత్తు వ్యసనాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బ్రహ్మకుమారీస్ సంస్థ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు, సామాజిక కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌందర్య రాజన్ శ్రీహరి, చంద్ర శేఖర్ , మస్తాన్ రెడ్డి మోసిన్ నారాయణరెడ్డి శేఖర్ త్రిలోచన్ కార్యకర్తలు పాల్గొని మత్తు వ్యసన నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు.

# అంటరానితనాన్ని కుల నిర్మూలనను కామ్రేడ్ టి.షడ్రక్ స్ఫూర్తితో రూపుమాపుదాం కెవిపిఎస్ పిలుపు




**ఎమ్మిగనూరు' ఆగస్టు 4 (వన్‌నేషన్):** అంటరానితనాన్ని, కుల నిర్మూలన్నీ రూపుమా పడమే కామ్రేడ్ టీ షడ్రక్ స్ఫూర్తితో ముందుకు పోదామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న, ఉపాధ్యక్షులు సుమాల రాజు, గుడేకల్ ఆనందు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శివ సర్కిల్ కెవిపిఎస్ ఆఫీసు నందు  కామ్రేడ్, టీ.షడ్రక్ గారి వర్ధంతినిఘనంగానిర్వహించడం జరిగింది. తదనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న, ఉపాధ్యక్షులు సుమాల రాజు, గుడేకల్ ఆనందు ముందుగా చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది .అనంతరం నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ టి. షడ్రక్ చేసిన సేవలనుకొనియాడారు రెండు గ్లాసుల పద్ధతులు రచ్చ కట్టల పైన కూర్చొని యక పోవడం దళితులకు భూమి లేనటువంటి వారందరికీ భూ పంపిణీ చేయాలని అనేక పోరాటాలు చేసి దేవాలయాలలో ప్రవేశం లేకపోవడం వీటికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అలాగే కెవిపిఎస్ వ్యవస్థాపకులలో ఆయన ఒకరు కార్మికుల కోసం ఎన్నో సంఘాలను నిర్మించారు ఆయన స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని జోహార్లు అర్పించడమే కాదు ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడ మే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాగా సహాయ కార్యదర్శి కలుగొట్ల  రాము, కెవిపిఎస్ నాయకులు రంగన్న, గంగన్న, నాగరాజు, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 04 (వన్ నేషన్):** మన్సూరాబాద్ నందు నూతన కార్యాలయం ప్రారంభం. అనంతరం మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొని రఘువీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు,ఉద్యమకారులు,కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీమతి మంజుల పత్తిపాటికి మిత్ర రత్నావళి బిరుదు ప్రదాన సత్కార పత్రం




**హైదరాబాద్, ఆగస్టు 4 (వన్‌నేషన్):** తెలుగు భాష మాధుర్యాన్ని, తెలుగు సంస్కృతి ఔన్నత్యాన్ని, మన సంప్రదాయాల వైభవాన్ని తన అద్భుతమైన కవితా శిల్పంతో సజీవంగా ఆవిష్కరించి, సాహిత్యరంగంలో విశిష్టమైన సేవలను అందిస్తూ, పాఠక హృదయాలను అలరిస్తున్న శ్రీమతి మంజుల పత్తిపాటి గారికి  హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ స్నేహం అనే పవిత్ర బంధానికి ప్రతీకగా నిర్వహించిన జులై 30 స్నేహితుల దినోత్సవం సందర్భంగా, తెలుగు భాషా--సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే స్ఫూర్తిదాయకమైన కవిత్వాన్ని రచించిన మీ సాహిత్య ప్రతిభను, సాంస్కృతిక నిబద్ధతను గౌరవిస్తూ "మిత్ర రత్నావళి" బిరుదును విజయవాడలో ఆగష్టు 2 తేదీ హనుమంతరాయ గ్రంథాలయలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ వారు అత్యంత గౌరవంతో ప్రదానం చేయడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 4, (వన్ నేషన్ ):** రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకొని ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతి రోజు నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరిగింది ఉదయం ఓపీ సమయంలో మాత్రమే 4 గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారు దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది.పాము కరిసిన కుక్క కరిసిన, గర్భిణీ స్త్రీలను,కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని  నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుంది.గతప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి 13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది గత ప్రభుత్వంలో 11 కోట్లతో ఆసుపత్రి నూతన భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చి 33 నెలలైనా ఇప్పటివరకు ఆస్పత్రి మీద ప్రజల మీద  ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టి పెట్టడం లేదు ఈ మధ్యనే ఈ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామన్నపేటకు వచ్చి 3 నెలల్లో ఆసుపత్రి భవనాలను పూర్తిచేసి ఆ ఫోటోలను హరీష్ రావుకు పంపిస్తానని చెప్పడం జరిగింది,చెప్పిన మాటలకు ఇప్పటికే 1నెల పూర్తయింది ఇచ్చిన మాట ప్రకారం ఇంకో 2 నెలల్లో ఆసుపత్రి భవనాలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సాయం అందించాలని మంత్రి ని కోరడం జరిగింది.

## డాక్టర్స్ కాలనీలో ఇంటింటికీ ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం



**మహేశ్వరం; ఆగస్టు, 4 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో BLO తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ ఏలు దీూా'ం ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను పరిశీలించాలని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రెండు కొత్త బస్సు సర్వీసులు ప్రారంభం

### ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు ఆగస్టు 4 (వన్ నేషన్):** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రెండు కొత్త బస్సు సర్వీసులను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ప్రారంభించిన సర్వీసుల్లో ఎమ్మిగనూరు -- విజయవాడ సూపర్ లగ్జరీ బస్సు మరియు ఎమ్మిగనూరు -- ఆదోని పల్లెవెలుగు బస్సు ఉన్నాయి. ఏపీఆర్ఎస్ ,ఏపీఆర్జేసీ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఈ సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు మరియు సాధారణ ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చే అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా కొత్త బస్సు సర్వీసులు, మెరుగైన రూట్లు, ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టీడీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ని కలిసిన నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజని రావు



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 04 (వన్ నేషన్) :** కొత్తపేట డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రాజని రావు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ, శ్రీమతి రాజని రావు కొత్తపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచిస్తూ ఆశీస్సులు అందజేశారు. మాజీ ఎంపీ మరియు తెలంగాణ పీసీసీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. శ్రీమతి రాజని రావు మాట్లాడుతూ, డివిజన్‌లో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే డ్రైనేజీ, విద్యుత్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా మరియు ఐటీ ఓ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యా మరియు ఇతర సేవా కార్యక్రమాలను లయన్ డా. బి. విజయ్ రంగ ఎం.జె.ఎఫ్., రీజియన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానివాస్ ఫేజ్--1 అధ్యక్షులు రామారావు, లింగేశ్వర్, సుధాకర్ తో కలిసి ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా కి, అలాగే లయన్ డా. బి. విజయ్ రంగ కి బోనాల పండుగ వేడుకలకు ఆహ్వానం అందజేశారు.

## ఫీజు బకాయిలు విడుదలకు డిమాండ్..

### భరత్ నగర్ మార్కెట్లో బిజెపి వినూత్న నిరసన



**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (వన్ నేషన్):** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కూరగాయల మార్కెట్‌లో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు మార్కెట్‌లో కూరగాయలు విక్రయించడం, కూరగాయల బస్తాలు మోయడం, రోడ్లు ఊడవడం వంటి పనులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం వ్యాపారులు, కార్మికులు, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ మొండి వైఖరిని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

"రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేకుంటే మేమే మార్కెట్‌లో కూరగాయలు అమ్ముతాం... బస్తాలు మోస్తాం... రోడ్లు ఊడుస్తాం... వాటితో వచ్చిన డబ్బును ప్రభుత్వానికి అందిస్తాం. కానీ పేద విద్యార్థుల భవిష్యత్తుతో మాత్రం చెలగాటం ఆడవద్దు" అంటూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ వ్యాపారులు, కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు మద్దతు ప్రకటించారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరపాలి

### -నారా లోకేష్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలి-వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు ఆగస్టు 4 (వన్ నేషన్):** డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరపాల అని, నారా లోకేష్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాల అని వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో టౌన్ హాల్ లో డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సమావేశం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు రాష్ట్ర విద్యా వ్యవస్థను తీవ్రంగా కలవరపరిచాయని, ఈ మొత్తం వ్యవహారంపై స్వతంత్రంగా సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసిన మెగా డీఎస్సీ చివరకు నిరుద్యోగ యువతను మోసం చేసిన దగా డీఎస్సీగా మిగిలిపోయిందని విమర్శించారు. ప్రతిభ, పారదర్శకత, న్యాయం ఆధారంగా జరగాల్సిన టీచర్ నియామకాలను అధికార దుర్వినియోగంతో కలుషితం చేశారని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో ఉద్యోగాలను అమ్ముకున్నారనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. టెట్, డీఎస్సీ పరీక్షలు రాయకుండానే కొందరికి ఉద్యోగాలు కల్పించేలా జీవో నెం. 4, 47లను తీసుకువచ్చి, నియామక ప్రక్రియ పూర్తయ్యాక వాటిని మార్చడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటని నిలదీశారు. పేక ముక్కలతో ఆడే బ్రిడ్జ్ ఆటకూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం ఇస్తారా? అలాంటి క్రీడలను కూడా అర్హత జాబితాలో చేర్చారా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలతో నిజమైన క్రీడాకారులు, అర్హులైన నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఈ మొత్తం వ్యవహారానికి పూర్తి నైతిక బాధ్యత వహించాలని, డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోందని ప్రశ్నించిన ఆయన, నిజాలు వెలుగులోకి రావాలంటే స్వతంత్ర దర్యాప్తు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ అక్రమాలను నిరసిస్తూ వైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 6 నుంచి 9వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో రిలే నిరాహార దీక్షలు, ఆగస్టు 10న భారీ నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోరాటంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, ఉపాధ్యాయ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలను పక్కనపెట్టి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ మరియు నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నిరుద్యోగ యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.49 లక్షల కోట్ల సంక్షేమం

(1వ పేజీ తరువాయి)

ఏపీ వృద్ధిరేటు 11.3 శాతానికి పెరిగింది. 2019–24 మధ్య రాష్ట్రానికి సుమారు రూ.6.94 లక్షల కోట్ల జీఎ?సడీపీ నష్టం వాటిల్లింది. ఒకవేళ 13.5 శాతం వృద్ధి కొనసాగి ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేది.

## ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్

(1వ పేజీ తరువాయి)

పాటు ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు వీలుగా రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తారు. కంపెనీలు త్వరగా కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు. ఇప్పటికే కొన్ని ఫార్చ్యూన్–500 కంపెనీలు ఇక్కడ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొచ్చాయి.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**